# ప్రజాపక్షం
## జిల్లా అనుబంధం
హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

సోమవారం | 14 ఏప్రిల్, 2025 | పేజీలు : 06


## అకాల వర్షంతో రైతులు ఆగం



మిగతా 2లో..

## శ్రీపాదరావు ఆశయ సాధనకు
# కృషి చేస్తున్నాం



**ప్రజలకు అవసరమైన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్నాం**

**రాష్ట్ర ఐటి పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర బాబు**



**ప్రజాపక్షం/ కాటారం :** ప్రజలకు అవసరమైన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు చేపడుతూ శ్రీపాదరావు ఆశయ సాధనకు నిరంతరం కృషి చేస్తున్నామని రాష్ట్ర ఐటి పరి శ్రమల శాఖా మంత్రి దుద్దిళ్ల శ్రీపాదరావు అన్నారు. ఆదివారం మండల పరిధిలో ధన్వాడ కోటి రూపాయల తో నిర్మించిన అదనపు 33/11 కేవి విద్యుత్ కేంద్రాన్ని ప్రారంభిం చారు.అనంతరం కాటారం మండల కేంద్రం లో శ్రీపాదరావు వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.50 లక్షలతో నిర్మించిన గ్రామ పం చాయతీ కార్యాలయ భవనం ప్రారంభించారు. కోటి రూపాయలతో నిర్మించనున్న స్పోర్ట్స్ స్టేడియానికి శంకుస్థాపన,యిల్డ్రన్స్ పార్కు,వివిధ బీటీ రోడ్లకు శంకుస్థాపనలతో పాటు మహిళా సంఘాల కు రూ.31,26,4,235 రూపాయల చెక్కులను కలెక్టర్ రాహుల్ శర్మతో కలిసి పంపిణీ చేసారు.కాటారం, మహాముత్తారం, మహాదేవపూర్,మల్హార్ మండ లాలకు వైకుంఠ రథాలను ఆయా మండలాలకు అందజేశారు. సిఎస్ఆర్ నిధులు 20 లక్షలతో అందించిన అంబు లెన్స్‌ను ప్రారంభించి పలిమెల మండలానికి అందజేసారు. అనం తరం శ్రీపాదరావు వర్ధంతి సందర్భంగా పుష్పగిరి ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత కంటి పరీక్షలు నిర్వహించన రోగులకు అద్దాలు,243 మంది అబ్దిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి 90లక్షల చెక్కులను పంపిణీ చేశారు. కాటారం మండలానికి సంబందించి 8 పాఠశాలలకు 100 డెస్క్ బెంచీలను పంపిణీ చేసారు.ఈ సందర్భంగా కాటారం గ్రామపంచాయితీ ఆవరణలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లా డుతూ గ్రామాల్లో,వివిధ పాఠశాలల్లో మౌళిక సదుపాయాలు కల్పనకు పనులు చేపట్టినట్లు తెలిపారు.రాజీవ్ యువ వికాసంలో 50 వేల నుండి 4 లక్షల దాకా సబ్సిడీ ఇస్తున్నామని పథకాలలో అబ్దిదారుల ఎంపిక నిస్పక్ష పాతంగా చేపట్టాలని అన్నారు.మే నెల 15 నుండి 26 వరకు జరిగే సరస్వతీ పుష్కర పనులను 35 కోట్లతో చేపట్టి భక్తులకు సౌకర్యాల కల్పనకు పనులు చేపట్టినట్లు తెలిపారు,శ్రీపాదరావు ఆశయాలకు నిరింతరం కృషి చేస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమాల్లో డిపిఓ నారాయణ రావు,డిఆర్డి నరేఫ్,పంచాయితీరాజ్ ఈఈ వెంకటేశ్వర్లు,విద్యుత్ శాఖ ఎస్ఈ మల్హార్ నాయక్,ఎంపిడిఓ బాబు,తహసీల్దార నాగరాజు,ఎంపిఓ వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

## ప్రాణాలు తీస్తున్న భూ వివాదాలు

**-కోర్టు ఉత్తర్వులపై పట్టింపు కరువు**

**-బాధితులకు న్యాయం చేయాలని వేడుకోలు**

**- మంత్రి పొన్నం ఇలాఖాలో తీరని భూ 'వివాదాలు'**



**ప్రజాపక్షం/అక్కన్నపేట :** పెరుగుతున్న భూముల ధరలతో వివాదాలు రోజు రోజు కూడా ఎక్కువ వుతున్నాయి. ప్రశాంతంగా వున్న పల్లెల్లో భూ సమస్యలు హత్యలకు దారి తీస్తు న్నాయి. సిద్దిపేట జిల్లా పోలీస్ కమీష నరేట్ పరిధిలోని పోలీస్ స్టేషన్లలో నమోదవు తున్న కేసుల్లోనూ భూ వివాదాల శాతం ఎక్కువగా ఉంటోంది.కొన్ని సమస్యలు పరిష్కారానికి నోచుకుంటుండంగా కొన్ని అపరిష్కృతంగా ఉన్నాయి. కాగా అక్కన్నపేట మండలంలోని ఆయా గ్రామాలతో పాటు గిరిజన ప్రాంతాల్లో ఈ తరహా సమస్యలు పరిష్కారమవ్వకపోగా ఇరువురి మధ్య ఘర్ష ణలు చోటు చేసుకొని హత్యలకు కారణమవు తున్నాయి.ఈ భూ వివాదాల నేపథ్యంలో పంటలకు నష్టం చేయడమే గాక ,విద్యుత్ మోటార్లను ధ్వంసం చేయడం, పైపులను కోయడం వంటి కారణాలతో కేసులు నమోదై చివరకు హత్యల వరకు కారణమవుతున్నాయి. వివరాల్లోకి వెళ్ళితే అక్కన్నపేట మండల పరిధిలోని గండిపల్లి రెవెన్యూ పరిధిలోని అంబనాయక్ తండాకు చెందిన భూక్య చంద్రూ తండాకు ఆనుకొని వున్న సర్వే నెంబర్ 630లో తండ్రి పేరిట భూమిని కలుపుకొని 4 ఎకరాల భూమిని కల్గివున్నాడు.కాగా ఈ భూమి మీదుగా ట్రైకార్ నిధులతో తండాకు బీటీ రోడ్డు మంజూరవ్వడంతో రైతు భూక్య చంద్రూ రోడ్డు నిర్మాణాన్నీ అడ్డుకొని తమకు న్యాయం చేయాలని కోరుతూ హుస్నాబాద్ కోర్టును ఆశ్రయించాడు.ఈ మేరకు కోర్టు స్పందించి ప్రస్తుతం పనులు నిలిపి వేసి తదుపరి ఉత్తర్వుల తదనంతరం పనులు చేయా లని అలాగే బాధితుడికి అండగా నిలవాలని సంబంధిత అధికారులను కోర్టు ఆదేశించిం ది.ఈ ఉత్తర్వులను అధికారులు పట్టించుకోవడం లేదని బాధిత రైతు చంద్రూ తన గోడు వెల్లబోసుకున్నాడు. తండావాసులంతా ఏకమై తనను భయభ్రాంతులకు గురిచేస్తూ చంపుతామని బెదిరింపులకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఇప్పటికే తన వ్యవసాయ బావి వద్ద బిగించివున్న సీసీ కెమరాలను,బోరు స్టార్టర్ బాక్సులను ధ్వంసం చేసి భయాందోళన చెందామని దీని విషయంలో పలువురిపై స్టేషన్‌లో పోలీసులు కేసులు నమోదు చేసి హెచ్చరించారని,ఐన నేటికి తమకు తమ కుటుంబానికి తండాలో రక్ష ణ కరువై జీవణం సాగించలేక కాలం వెల్లదీస్తున్నమని దీనిపై స్థానిక అధికార యంత్రాంగం స్పందించి తమకు న్యాయం చేయాలని కోరుతున్నారు.

## విద్య, వైద్యానికి
# అధిక ప్రాధాన్యత



**వైద్యం పట్ల గౌరవం పెరిగేలా పని చేయాలి..**

**-సురభి మెడికల్ కళాశాల గ్రాడ్యుయేషన్ డేలో పాల్గొన్న మంత్రి పొన్నం ప్రభాకర్**

**ప్రజాపక్షం/సిద్దిపేట అర్బన్:** వైద్యం పట్ల గౌరవం పెరిగేలా పట్టాలు అందుకున్న డాక్టర్లు పని చేయాలని రాష్ట్ర బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ఆదివారం సిద్దిపేట అర్బన్ మండలం మిట్ట పల్లి గ్రామ శివారులో ఉన్న సురభి మెడికల్ కళాశాల ఫస్ట్ గ్రాడ్యుయేషన్ డే వేడుకల్లో ఆయన ముఖ్య అథితిగా ఎంపి రఘు నందన్‌రావు, స్థానిక ఎంఎల్ఏ మాజీ మంత్రి హరీశ్‌రావుతో కలిసి పాల్గొన్నారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ తమ ప్రభుత్వంలో విద్యా, వైద్య విద్యకు అధిక ప్రధాన్యత ఇస్తున్నామని అన్నారు.మంత్రిగా ఉన్న తన వద్దకు అనేక సమస్యలతో ప్రజలు సీఎం రిలీఫ్ ఫండ్, ఎల్ఓసి కోసం వస్తున్నా రని, మారిన జీవన శైలి అనుగుణంగా అనేక రోగాల భారిన పడుతున్నారని అలా ంటి వారిని అక్కున చేర్చుకోని వైద్య సేవలు అందిస్తున్నామన్నారు. పట్టాలు అందుకున్న 117 మంది డాక్టర్లు సిద్దిపేట ప్రాంత పేరును నిలబెట్టాలని

తరువాయి 2లో

## కొనుగోలు కేంద్రాల ద్వారానే రైతులకు గిట్టుబాటు ధర

**ప్రజాపక్షం/జఫర్‌గడ్:** రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర రావాలంటే ప్రభుత్వం ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రాలలోనే ధాన్యాన్ని అమ్ముకోవాలని స్టేషన్‌ఘనపూర్ మార్కెట్ వైస్ చైర్మన్ నూకల ఐలయ్య అన్నారు. ఆదివారం మండలంలోని తీగారం గ్రామంలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు దళారులను నమ్మి మోసపోవద్దన్నారు. రైతులు ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం కటకం రవీందర్, సీసీలు సోమయ్య, శ్రీనివాస్, మాజీ సర్పంచ్‌లు జైపాల్‌రెడ్డి, ఉప సర్పంచ్ అనిల్‌కుమార్, నాయకులు శ్రీనివాస్, స్వామి, కుమార్, మహిళా సంఘం సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమం

**ప్రజాపక్షం/జఫర్‌గడ్:** మండలంలోని అన్ని గ్రామాలలో జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కార్యక్రమ మండల కో ఆర్డినేటర్ బెల్దె వెంకన్న కోరారు. ఆదివారం మండలంలోని అన్ని గ్రామాలలో గ్రామ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులతో కలిసి సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు గ్రామంలోని అన్ని వీధుల గుండా పాదయాత్ర నిర్వహించాలన్నారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి లేదా చిత్రపటానికి పూలమాలలు వేసినివాళులు అర్పించాలన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, మార్కెట్ వైస్ చైర్మన్, మండల అధ్యక్షుడు నూకల ఐలయ్య, నాయకులు జైపాల్‌రెడ్డి, సుధాకర్‌బాబు, అశోక్, అనిల్, శ్రీనివాస్, స్వామి, కుమారస్వామి, యాకయ్య, రాజు పాల్గొన్నారు.

## ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం



**ప్రజాపక్షం/పాలకుర్తి:** మండలంలోని ఈరవెన్ను గ్రామంలోని గ్రామ ఉన్నత ప్రజాపరిషత్ పాఠశాలలో 200607 బ్యాచ్ పూర్వ విద్యార్థులు పాఠశాల ఆవరణలో ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించుకున్నారు. పాఠశాలలో గడిపిన పాత జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. చదువు నేర్పిన గురువులను సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సుజాత, భాగ్యలక్ష్మి, బాలమల్లు, దయాకర్, రమేష్, కుమార్, యాదగిరి, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు. అనంతరం పూర్వ విద్యార్థులు పాఠశాలకు ఆరు బెంచీలను అందజేశారు.

## తరాలు గడిచినా దళితుల రాతలు మారడం లేదు...

### దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి



**ప్రజాపక్షం/దుబ్బాక:** హైదరాబాద్‌లో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి సీఎం రేవంత్‌రెడ్డి సర్కార్ సంకెళ్లు వేయడం సరికాదని దుబ్బాక కొత్త ప్రభాకర్‌రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం దుబ్బాక నియోజకవర్గ పరిధిలోని దౌల్తాబాద్ మండలం ముబారస్‌పూర్ చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహాన్ని ఎమ్మెల్యే విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..తరాలు మారినా దళితుల జీవితాల్లో ఎలాంటి మార్పు రావడం లేదన్నారు. దేశానికి తలమానికంగా ఉన్న హైదరాబాద్‌లో కేసీఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేస్తే కావాలనే రేవంత్‌రెడ్డి అంబేద్కర్ విగ్రహానికి సంకెళ్లు వేశారని ఆరోపించారు. తరతరాల భవిష్యత్తుకు రాజ్యాంగం ద్వారా బలమైన పునాది వేసిన అంబేద్కర్ స్ఫూర్తితో మాజీ సీఎం కేసీఆర్ బడుగు బలహీన వర్గాల ప్రగతి కోసం అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేసి దళిత బాంధవుడిగా నిలిచారని పేర్కొన్నారు. విభిన్న సంస్కృతుల భారతదేశం రాజ్యాంగాన్ని రూపొందించేందుకు విశేష కృషి చేసిన డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ అందరి వాడని పేర్కొన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య, డిబిఎఫ్ శంకర్, నాయకులు తదితరులు ఉన్నారు.

## భక్తులతో జనసంద్రమైన ఏడుపాయల క్షేత్రం



**ప్రజాపక్షం/పాపన్నపేట:** జనమేజయుని సర్పయాగస్థలిగా వినుతికెక్కిన ప్రసిద్ధ పుణ్యక్షేత్రం.. దేశంలోనే రెండో వనదుర్గామాత ఆలయం, ఆధ్యాత్మిక వాతావరణం, ఆలయం చుట్టూ పచ్చని చెట్లు, గలగల పారే గంగమ్మ పరవళ్ళు, ప్రకృతి ఒడిలో సేద తీరుతున్నామనిపించే వాతావరణం. ఇది ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన పాపన్నపేట మండలం ఏడుపాయల వనదుర్గా మాత క్షేత్రం సొంతం. ఆదివారం వారాంతపు సెలవు రోజు కావడంతో ఏడుపాయలకు భక్తులు పోటెత్తారు. ఆలయ పరిసరాలు భక్తులతో జనసంద్రమైంది. ఆలయ అర్చకులు వేకువజామునే అమ్మవారికి అభిషేకం, అర్చనలు నిర్వహించి వివిధ రకాల పుష్పాలతో అందంగా అలంకరించి భక్తులకు వనదుర్గమ్మ దర్శనం కల్పించారు. జిల్లా లోని వివిధ ప్రాంతాలతో పాటు పొరుగు జిల్లాలు, జంట నగరాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో అమ్మ దర్శనానికి తరలివచ్చారు. చెక్ డ్యామ్, అమ్మవారి ప్రధాన ఆలయం ముందున్న మంజీర నది పాయలో పుణ్యస్నానాలు ఆచరించి వనదుర్గాదేవి దర్శనానికి బారులు తీరారు. పలువురు భక్తులు అమ్మవారికి డప్పుచప్పుల్ల మధ్య బోనాలు, ఒడి బియ్యం సమర్పించారు. మరికొందరు భక్తులు తలనీలాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. భక్తుల జయ జయ ద్వానాల మధ్య ఏడుపాయల వన దుర్గాదేవి క్షేత్రం హోరెత్తింది. చల్లంగా చూడమ్మా.. వన దుర్గమ్మ తల్లి అంటూ భక్తులు అమ్మవారిని వేడుకున్నారు. ఆలయ అర్చకులు పూజలు చేపట్టి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయ సిబ్బంది భక్తులకు తగు ఏర్పాట్లు చేశారు.

## సంగుపల్లిలో....తాగునీటి పథకం ప్రారంభం



**ప్రజాపక్షం/గజ్వేల్:** గజ్వేల్ మున్సిపల్ పరిధిలోని సంగుపల్లిలో కాంగ్రెస్ నేత నక్క రాములు గౌడ్ సొంత నిధులతో ఏర్పాటు చేసిన తాగునీటి పథకాన్ని ఆదివారం డిసిసి అధ్యక్షుడు తూంకుంట నర్సారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా రాములు గౌడ్ అందిస్తున్న సామాజిక సేవలను ఆయన ప్రశంసించారు. కష్టపడే కార్యకర్తలకు కాంగ్రెస్ పార్టీలో సముచిత గౌరవం, గుర్తింపు తప్పకుండా ఉంటుందని స్పష్టం చేశారు. రాములు గౌడ్ స్ఫూర్తితో కాంగ్రెస్ నేతలు తమ తమ వార్డులలో సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టాలని ఆకాంక్షించారు. మున్సిపల్ లో కాంగ్రెస్ పార్టీ గెలుపు లక్ష్యంగా పార్టీ శ్రేణులు ఇప్పటినుండే ప్రణాళికా బద్ధంగా కృషి చేయాలని వివరించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు మొనగారి రాజు, ప్రధాన కార్యదర్శి రాములు గౌడ్, సీనియర్ నాయకులు నక్క రేగొండ గౌడ్, జహీర్, నంగునూరి సత్యనారాయణ గుప్త, సుఖేందర్ రెడ్డి, అజ్గర్, రమేష్ గౌడ్, శ్రీనివాస్ రెడ్డి, రామచంద్రారెడ్డి, అరుణ్, శ్రావణ్, మల్లారెడ్డి, డప్పు గణేష్, నరేష్ గౌడ్, నాగరాజు, నర్సింలు, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు అంబేద్కర్ జయంతి

### మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



**ప్రజాపక్షం/మెదక్ ప్రతినిధి :** ఏప్రిల్ 14 వ తేదీన భారత రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ అంబేద్కర్ 135వ జయంతిని జిల్లాలో ఘనంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పిలుపునిచ్చారు. అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని కలెక్టర్ మాట్లాడుతూ ఉదయం 9 గంటలకు మెదక్ పట్టణంలోని రాందాస్ చౌరస్తా యందు జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో డాక్టర్ అంబేద్కర్ విగ్రంహకు పూలమాలాంకరణ కలెక్టరేట్ మెదక్ కార్యాలయంలో సభ నిర్వహించబడును అన్నారు. జిల్లాలోని ప్రజా ప్రతినిధులు కుల సంఘాల నాయకులు, ప్రజాసంఘాలు,విద్యార్థి సంఘాల నాయకులు, కుల సంఘాల నాయకులు, ప్రజా స్వామిక వాధులు,అంబేద్కర్ వాధులు, విద్యార్థులు, మేధావులు, మహిళలు, కార్మికులు, కర్షకులు, అధికారులు సకాలంలో హాజరై అంబేద్కర్ 1 35వ జయంతిని విజయవంతం చేయాలని కలెక్టర్ పిలుపునిచ్చా రు.

## సచివాలయం ఎదుట ఐలమ్మ విగ్రహం ఏర్పాటుచేయాలి

**ప్రజాపక్షం/పాలకుర్తి:** రాష్ట్ర సచివాలయం ఎదుట వీరనారి చాకలి ఐలమ్మ విగ్రహం ఏర్పాటుచేయాలని తెలంగాణ తల్లి ఐలమ్మ ఫౌండేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిట్యాల మంజుల కోరారు. ఆదివారం మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ జిల్లాకు ఐలమ్మ పేరు పెట్టాలని, చాకలి ఐలమ్మ స్మారక పార్కు నిమిత్తం ఐదు ఎకరాల భూమిని కెటాయించాలన్నారు. ఈ సమావేశంలో ఐలమ్మ కుటుంబ సభ్యులు చిట్యాల యాకయ్య, రమేష్, సంపత్, రాజశేఖర్, రాజు, మంజుల, లింగమ్మ, గట్టమ్మ, వెంకటమ్మ, భారతమ్మ, పుష్పలీల, పద్మ, మంగేశ్వరి, సమ్మక్క, నర్సమ్మ, సంధ్యారాణి, భవాణి, భాగ్యలక్ష్మి , సువర్ణ, జయమ్మ, అంజమ్మ, రఘు, లవణ్, శ్రవణ్ పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి




**ప్రజాపక్షం/పాలకుర్తి:** మండలంలోని పెద్దతండా (బి) చీమల బాయి తండా గ్రామాలలో వివాహ వేడుకలకు మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు హాజరై నూతన వధువరులను ఆశీర్వదించారు. ఆయన వెంట బీఆర్ఎస్ మండల పార్టి అధ్యక్షుడు పి నవీన్, నాయకులు జరుపుల బాలు నాయక్, పి శ్రీనివాసరావు, మాచర్ల ఎల్లయ్య, సురేష్, మహేందర్ నాయక్, తదితరులున్నారు.

## నియోజకవర్గ అభివృద్ధి పనులపై సిఎంకు వినతిపత్రం అందజేసిన ఎమ్మెల్యే

**ప్రజాపక్షం/పాలకుర్తి:** నియోజకవర్గ అభివృద్ధికి అధికంగా నిధులు కెటాయించాలని సిఎం రేవంత్‌రెడ్డిని ఆదివారం హైధరాబాద్‌లోని క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆమె ప్రాజెక్టులు, తొర్రూరు మున్సిపాలిటి అభివృద్ధిపై సీఎం దృష్టికి తీసుకెళ్లారు. తొర్రూరు పట్టణంలో మౌళిక సదుపాయాల అభివృద్ధికి టీయూఎఫ్ఐడీసీ నిధుల ద్వారా రూ.50కోట్ల మేర నిధులు కెటాయించాలన్న అభ్యర్థనను సీఎంకు వినతిపత్రం అందజేశారు. ఈ అభ్యర్థనపై సీఎం రేవంత్‌రెడ్డి సానుకూలంగా స్పందించారని, నియోజకవర్గ అభివృద్ధికి ప్రభుత్వం పూర్తిగా సహకరించనున్నట్లు హామీ ఇచ్చారని ఎమ్మెల్యే తెలిపారు. సీఎంను కలిసిన వారిలో నియోజకవర్గ ఇంచార్జి హనుమాండ్ల ఝాన్సిరెడ్డి, వరంగల్ మాజీ జెడ్పీ చైర్పర్సన్ లకావత్ ధన్వంతి, డా. లక్ష్మి నారాయణ, తదితరులున్నారు.

# రోడ్లపై ధాన్యాన్ని ఆరబెడితే చర్యలు

## ఎస్ఐ పోచయ్య



**ప్రజాపక్షం/రేగోడు:**రేగోడు మండల కేంద్ర ంలోని ఆయా గ్రామలో రైతులు పండించిన పంటలను రోడ్లపై ఆరబెట్టి వాహన దారులకు ఇబ్బంది కలిగించొద్దని రేగోడు ఎస్ ఐ పోచయ్య ఆదివారం అన్నారు వరి మొక్కజొన్న జొన్న రొడ్లపై ఆరబెట్టిడంతో పాటు వాటి చుట్టూ రాళ్లు కంచెలు వేయడం వల్ల ద్విచక్ర వాహనదారులు ప్రమాదాలకు గురఅవుతున్నారని అన్నారు రోడ్లపై దాన్యాలను ఆరబెట్టిడంతే చర్యలు తీసుకుంటామని అన్నారు.

# అచ్చంపేట గ్రామంలో 'స్వచ్ఛభారత్'



**ప్రజాపక్షం/నర్సాపూర్:**నర్సాపూర్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి పురస్కరించుకొని ఆదివారం నర్సాపూర్ మండల పరిధిలోని అచ్చంపేట గ్రామంలో బిజెపి జిల్లా అధ్యక్షులు వాల్టాస్ మల్లేష్ గౌడ్ ఆధ్వర్యంలో స్వచ్ఛభారత్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక అంబేద్కర్ విగ్రహాన్ని శుభ్రపరచి చుట్టుపక్కల చెత్తాచెదారాన్ని తొలగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డాక్టర్.బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి అన్నారు. ఆయన చూపిన మార్గంలో ప్రతి యువతీ యువకులు నడవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు గ్రామ మాజీ సర్పంచ్ నీరుడు బిక్షపతి, నీలి నాగేష్ నారాయణ రెడ్డి, అంబేద్కర్ యువజన సంఘం నాయకులు ఆంజనేయులు, విక్రమ్, లడ్డు రోటం సాయిలు, నరసింగరావు, నర్సింలు, ప్రభాకర్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# కుటుంబ గొడవలతో వివాహిత అదృశ్యం..



**ప్రజాపక్షం/శివ్వంపేట :** కుటుంబ గొడవలతో వివాహిత అదృశ్యమైన ఘటన శివ్వంపేట పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుం ది. ఎస్ఐ మధుకర్‌రెడ్డి తెలిపిన వివరాల ప్ర కారం మండలంలోని సికింద్లాపూర్ గ్రామానికి చెందిన ఎర్ర శ్యామల (45) కూలి పనిచేస్తూ ఉండేది. ఇంట్లో కుటుంబ తగాదాల తో మనస్థాపం చెంది ఈ నెల 12న రోజులా గే ఉదయం కూచారం పనికి వెళ్లి సాయం త్రం ఇంటికి తిరిగి రాలేదు. సాయంత్రం ఇంటికి వచ్చినభర్త ఇంట్లో ఆరాతీయగా ఇ ంకా రాలేదని తెలిపారు. వెంటనే బంధువుల కు, తెలిసిన వారికి ఆచూకి తెలుపగా ఆ చూకి లేకపోవడంతో ఆదివారం ఎర్ర శ్యా మల భర్త ఎర్ర సత్తయ్య ఫిర్యాదు మేరకు మిస్సింగ్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ తెలిపారు.

# సమస్యల పరిష్కారం కోసం పోరాటాలకు సిద్ధం

## 14 నుంచి 17 వరకు రిలే నిరాహార దీక్షలు

## ప్రజా సమస్యల పోరాట వేదిక కన్వీనర్ తమ్మెర విశ్వేశ్వర్‌రావు



**ప్రజాపక్షం/తొర్రూరు :** డివిజన్ కేంద్రంలోని సమస్యల పరిష్కారం పోరాటాలకు సిద్ధం కావాలని ప్రజా సమస్యల పోరాట వేదిక కన్వీనర్ తమ్మెర విశ్వేశ్వర్ రావు అన్నారు. గత కొంత కాలంగా తొర్రూరులో వంద పడకల ఆసుపత్రి నిర్మాణం, సబ్ రిజిస్ట్రార్, ఏటీవో కార్యాలయం, డ్రైనేజీ, ఫైర్ స్టేషన్, ఇరిగేషన్‌తో పాటు పలు కార్యాలయాలను ఏర్పాటు చేయాలని కోరుతూ తొర్రూరు ప్రాంత ప్రజా సమస్యల పోరాట వేదిక ఆధ్వర్యంలో ఈ నెల 14 నుంచి 17 వరకు రిలే నిరాహార దీక్షలు చేపట్టడం జరుగుతుందని చెప్పారు. ఈ నెల 14న అంబేద్కర్ జయంతి సందర్భంగా నిరాహార దీక్షలు ప్రారంభించి ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రతీ ఒక్కరూ ముందుకు రావాలని కోరారు.

# 27న రజతోత్సవ సభ



**ప్రజాపక్షం/తొర్రూరు :** ఈ నెల 27న వరంగల్ జిల్లా ఎల్కతుర్తిలో జరిగే బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభను విజయవంతం చేయాలని బిఆర్ఎస్ రాష్ట్ర సీనియర్ నాయకులు చామకూరి అయిలయ్య, పట్టణ అధ్యక్షుడు రామిని శ్రీనివాస్‌లు కోరారు. ఆదివారం మున్సిపాలిటీలోని పలు వార్డులో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ఆదేశాల మేరకు ముఖ్యనాయకులతో కలిసి సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నెల 27న జరిగే సభకు పార్టీ శ్రేణులు భారీ సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ అనుమాండ్ల ప్రదీప్‌రెడ్డి, పట్టణ పార్టీ ప్రధాన కార్యదర్శి కుర్ర శ్రీనివాస్‌గౌడ్, మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ ఎన్నమనేని శ్రీనివాసరావు, నాయకులు కర్నె నాగరాజు, పేర్ల జంపన్న, రాయిశెట్టి వెంకన్న, వెంకటరమణ, ధరావత్ భీమానాయక్, ధరావత్ నెహ్రు, భద్రు, సర్వర్, మోహన్, రవికుమార్, అరుణ్, రాజేశ్, సురేశ అన్వేష్, శశికుమార్, భరత్, సీనియర్ నాయకులు, యూత్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా టీఎస్ యుటీఎఫ్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**ప్రజాపక్షం/తొర్రూరు :** టీఎస్ యూటీఎఫ్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఆదివారం పట్టణ కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో టీఎస్ యూటీఎఫ్ పతాకావిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సీనియర్ నాయకురాలు కొంతబత్తుల రాధాదేవి పతాకావిష్కరణ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న సంఘం జిల్లా అధ్యక్షుడు మురళి కృష్ణ, జిల్లా కోశాధికారి నాగమల్లయ్యతో కలిసి మాట్లాడుతూ ఉపాధ్యాయుల సంక్షేమం కోసం పోరాటాలు నిర్వహించి ఉపాధ్యాయుల ఆత్మస్థైర్యాన్ని పెంపొందించిందన్నారు. సమాజంలో అంతరాలు లేని విద్యను అందించడం టీఎస్ యూటీఎఫ్ కోసం కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు చైతన్య, కార్యదర్శులు రాయలు, వనజ, సుల్తానాభేగం, మౌనిక, మమత, స్రవంతి, పల్లవి, యమున, వెంకటేశ్వర్లు, వంశీ, రజనీకాంత్, రంజిత్, జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

# బేతాళ స్వామి జాతర

## రాష్ట్రంలోనే మొట్టమొదటి బేతాళ స్వామి ఆలయం

**ప్రజాపక్షం/అల్లాదుర్గం:**బేతాళ స్వామి అంటే భూత ప్రేతాలకు అధిపతి అని పలు కథలలో విన్నాము వ్యాధులు ప్రబలకుండా బేతాళ స్వామి భక్తుల నమ్మకం ఇక్కడ ప్రతి కుటుంబంలో బేతయ్య భేతమ్మ అని సంతానంలో పేర్లు పెట్టుకోవడం వారి నమ్మకం అలాంటి బేతాళ స్వామి ఆలయం ఉండడం చాలా అరుదు ఈ ఆలయం పూర్తిగా రాతి స్తంభాలతో నిర్మించారు. ఈ ఆలయానికి ఎలాంటి తలుపులు లేకపోవడం విశేషం ఈ మధ్యకాలంలో దొంగతనాలు ఎక్కువ కావడంతో చుట్టూ ఇనుప జాలి ఏర్పాటు చేశారు. ఇది పశ్చిమ చాళుక్యుల రాజుల కాలం 11వ శతాబ్దంలో నిర్మించారని గ్రామ పెద్దలు తెలిపారు. ఇక్కడ ప్రతి సంవత్సరం చాలా పెద్ద జాతర జరుగుతుంది. ఇది మెదక్ జిల్లాలో ఏడుపాయల జాతర తరువాత రెండవ అతిపెద్ద జాతరగా పేరుంది. తెలంగాణ మహారాష్ట్ర కర్ణాటక రాష్ట్రాల నుండి భక్తులు అధిక సంఖ్యలో వచ్చి స్వామివారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకుంటారు. ఈ జాతర ఉత్సవాలు వారం రోజులు జరుగుతాయి.

జాతర ప్రత్యేకతలు 14న పోలేరమ్మకు రథము బోనాలు 15 పోచమ్మకు బోనాలు 16 దుర్గమ్మకు బోనాలు 17 బేతాళ స్వామి కి బోనాలు 18 బేతాళ స్వామి కి ఎడ్ల బండ్ల ప్రదర్శన 19 భజనలు 20 భాగవతంలు 21 లంకా దహనము 22 బేతాళ స్వామి కి పాచి బండ్ల ప్రదర్శన తో జాతర ముగుస్తుందని ఆలయ చైర్మన్ మాజీ ఎంపిపి ఈ అనిల్ కుమార్ రెడ్డి తెలిపారు. ఈ జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు తీసుకున్నట్లు ఆయన చెప్పారు. ఈ జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా గట్టి బందోబస్తు ఏర్పాట్లు చేస్తున్నట్లు అల్లాదుర్గం సీఐ రేణుక రెడ్డి ఎస్ఐ ప్రవీణ్ రెడ్డి తెలిపారు.



# భద్రాద్రి తలంబ్రాలు అందజేస్తున్న ఆర్‌టిసి సిబ్బంది



**ప్రజాపక్షం/రేగోడు:**రేగోడు మండల కేంద్రంలోని ఆర్‌టిసి ఆధ్వర్యంలో శ్రీరాముని భద్రాచలంలో భద్రాద్రి ముత్యాల తలంబ్రాలు నారాయఖేడ్ డిఎం మల్లేశయ్యఆర్‌టిసి ట్రాఫిక్ సిఐ నరసింహులు ఆదేశాల మేరకు ఆదివారం ఇంటింటికి వెళ్లి భద్రాద్రి ముత్యాల తలంబ్రాలు 70 కుటుంబాలకు అందజేశారు ఈ కార్యక్రమంలో ఆర్‌టిసి సిబ్బంది శేఖర్ వైద్యనాథ్ తదితరులు పాల్గొన్నారు.

# గులాబీ జెండాకు 'గుండె' విద్యార్థులే

## * ఏడాదికి రెండు లక్షల ఉద్యోగాలు బోగస్

## * నిరుద్యోగులను నట్టేట ముంచిన కాంగ్రెస్ సర్కార్

## మాజీ మంత్రి హరీష్‌రావు



**ప్రజాపక్షం/సిద్దిపేట ప్రతినిధి :** గులాబి జెండాకు అండ,గుండేకాయ విద్యార్థులేనని మాజీ మం త్రి హరీష్‌రావు అన్నారు. వరంగల్‌లో జరిగే బిఆర్ఎస్ రజతోత్సవ సభకు సిద్దిపేట నుండి వెయ్యి మంది యువత, విద్యార్థిణిలు పాదయాత్రగా తరలివస్తున్నారన్నారు. సిద్దిపేటలో ఆదివారం యువ,విద్యార్థులతో నిర్వహించిన సన్నాహాక సమావేశంలో మాజీ మంత్రి హరీష్‌రావు పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ సర్కార్ అధికారంలోకి వస్తే ఏడాదికి రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తానని చెప్పి విస్మరించారన్నారు. ఆరువేల ఉద్యోగాలు సైతం పూర్తిగా భర్తీ చేయకుండ 55 వేల ఉద్యోగాలు భర్తీ చేసినట్లు తప్పుడు ప్రచారం చేసుకుంటున్నారన్నారు. కాంగ్రెస్ కపట ప్రేమ చూపెట్టి నిరుద్యోగులను వాడుకొని వదిలిపెట్టినట్లు తెలిపారు. ఎన్నికలు అయిపోగానే నిరుద్యోగుల గుండెల మీద కాంగ్రెస్ సర్కార్ తన్నుతుందని విమర్శించారు. ఓడ దాటేదాక ఓడ మల్లన్న, ఓడ దాటిన తర్వాత బోడ మల్లన్న అన్నట్లు ఉందన్నారు. ఆనాడు నిరుద్యోగుల కోసం ప్రోఫెసర్ కోదండరామ్, రియాజ్, బల్మూరి వెంకట్, మరళి, రేవంత్‌రెడ్డిలు అశోక్‌నగర్ కోచింగ్ సెంటర్ల చుట్టు తిరగి, బస్సు యాత్రలు సైతం చేపట్టినట్లు తెలిపారు. రాహుల్‌గాంధీని అశోక్‌నగర్ తీసుకొచ్చి ప్రమాణం చేయించినట్లు తెలిపారు. వీరికి ఉద్యోగాలు వచ్చాయని..నిరుద్యోగులను విస్మరించినట్లు తెలిపారు. ఎందుకు గొంతులు మూగపోయాయని ప్రశ్నించారు. రాహుల్‌గాంధీ అశోక్‌నగర్‌కు వచ్చి ఏడాదిలో రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని హమీనిచ్చారని 15 నెలలు గడిచిన ఎందుకు నోటిఫికేషనుల ఇవ్వలేదని ప్రశ్నించారు. రాహుల్‌గాంధీకి నిరుద్యోగుల బాధలు కనపడటం లేదా, వినబడటం లేదా అని ప్రశ్నించారు. నిరుద్యోగ భృతి వట్టిమాటేనని ఎద్దేవా చేశారు. హామీల విస్మరించిన కాంగ్రెస్‌కు గుణపాఠం చెప్పేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని హరీష్‌రావు అన్నారు. ఈకార్యక్రమంలో బిఆర్ఎస్ విద్యార్థి, యవజన విభాగం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మల్లన్నను దర్శించుకున్న యాదగిరిగుట్ట దేవస్థాన కార్యనిర్వహణాధికారి

**ప్రజాపక్షం/కొమురవెల్లి:** శ్రీ యాదగిరిగుట్ట లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానం కార్యనిర్వహణాధికారి ఏ భాస్కర్ రావు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కుటుంబ సభ్యులతో కొమురవెల్లి శ్రీ మల్లికార్జున స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు.ఈ సందర్భంగా ఆలయ అర్చకులు స్వామి వారి ప్రసాదం శేష వస్త్రములు అందించారు.కొమురవెల్లి మల్లన్న ఆలయ కార్యనిర్వహణాధికారి శ్రీమతి అన్నపూర్ణ స్వామి వారి చిత్రపటాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ ఎఇఒ బుద్ధి శ్రీనివాస్ పర్యవేక్షకులు శ్రీరాములు సురేందర్ రెడ్డి, ఎలక్ట్రికల్ ఎఇ భాస్కర్ రావు, ఆలయ ప్రధాన అర్చకులు మహాదేవుని మల్లికార్జున్ పాల్గొన్నారు.

# రైతుల బోనస్ డబ్బులు కాజేసిన వారిపై ఎమ్మెల్యే మౌనం



**ప్రజాపక్షం/బాన్సువాడ:** కోటగిరి మండలంలో రైతులు తాము పండించిన వరి ధాన్యానికి బోగస్ పేర్లతోబోనస్ డబ్బులను కాజేసిన కాంగ్రెస్ నాయకులపై చర్యలు చేపట్టడంలో ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి మౌనం ఎందుకు వహిస్తున్నారో నియోజకవర్గ ప్రజలకు సమాధానం చెప్పాలని మునిసిపల్ మాజీ వైస్ ఛైర్మన్, బిఆర్ఎస్ నాయకులు షేక్ జుబేర్ అన్నారు. ఆదివారం బాన్సువాడ పట్టణంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈనెల 27న వరంగల్ ఎలకతుర్తిలో లక్షలాది మందితో నిర్వహించే బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ కార్యక్రమానికి నియోజకవర్గం నుంచి నాయకులు, కార్యకర్తలు అధికసంఖ్యలో హాజరై బహిరంగ సభను విజయవంతం చేయాలన్నారు. మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ హయాంలో ప్రజలకు సంక్షేమ ఫలాలు సకాలంలో అందడంతోపాటు, గ్రామాలలో అభివృద్ధి పనులు చకచకా సాగాయన్నారు. కాంగ్రెస్ నాయకులు నియోజకవర్గంలో రైతులకు అందించే ధాన్యం బోనస్ డబ్బులను బోగస్ పేర్లతో కాజేసినప్పటికి ఇప్పటివరకు చర్యలు తీసుకోవడంలో అధికారులు ఎందుకు నిర్లక్ష్యం వహిస్తున్నారు సమాధానం చెప్పాలన్నారు. ఈనెల 15న పట్టణంలోని భారత్ గార్డెన్‌లో నిర్వహించే రజతోత్సవ సన్నాహక సమావేశానికి ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత, మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్దన్ రానున్నట్టు నియోజకవర్గంలోని నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు.

**ప్రజలకు ఇచ్చిన హామీలపై మోసగించడంలో కాంగ్రెస్ పార్టీ దిట్ట...**

కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారంలో ఆరు గ్యారెంటీలు, 420 హామీలను ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత హామీలను నెరవేర్చక ప్రజలను మోసగిస్తుందన్నారు. మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ హయాంలో రైతులను రాజులను చేస్తే ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రైతులను ద్రోహులను చేస్తున్నారని ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం రైతు సంక్షేమాన్ని పట్టించుకోవడం లేదని, రైతు భరోసా పేరుతో రైతుకు దగా చేసిన ప్రభుత్వానికి రానున్న ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలన్నారు. గత ప్రభుత్వంలో ప్రజా ప్రతినిధులుగా పదవులు అనుభవించిన వారు బిఆర్ఎస్ పార్టీలోకి రావాలని, నియోజకవర్గంలో పార్టీని మరింత బలోపేతం చేసేందుకు కార్యకర్తలు, నాయకులు తిరిగి సొంతగూటికి చేరాలన్నారు. కార్యక్రమంలోగణేష్, సాయిబాబా, రమేశ్ యాదవ్, శివసూరి, అఫ్రోజ్, సాయిలు, గంగారాం, సంజయ్ యాదవ్, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గల్ఫ్ సంఘం ఆధ్వర్యంలో బాడీ ఫ్రీజర్



**ప్రజాపక్షం/మల్లాపూర్:** మండలంలోని వివిరావుపేట గ్రామంలో గల్ఫ్ సంఘు సభ్యులు గల్ఫ్ కుటుంబాల సభ్యులు గ్రామస్థులతో సమావేశం ఏర్పాటు చేశారు. రెండు గ్రామాలను కలుపుకుని ఏర్పాటు చేసిన సంఘం గల్ఫ్ కార్మికుల కుటుంబాలకు అండగా ఉండి, గల్ఫ్‌లో మరణించిన వారి కడసారి చూపు కోసం బాడీ ఫ్రీజర్‌ను అందుబాటులోకి తీసుకొచ్చామని, గల్ఫ్ సంఘం ఆధ్వర్యంలో కార్మికులకు కుటుంబ సభ్యులకు సహాయ సహకారాలు అందించామని మున్ముందు మరిన్ని సేవా కార్యక్రమాలు చేయడానికి గల్ఫ్ సంఘం ముందుండేలా నిర్ణయాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో గల్ఫ్ సంఘం అధ్యక్షులు అశోక్, నిర్వాహకులు ప్రసాద్, మహేష్, నారాయణ గౌడ్, రఘు, శ్రీకాంత్, శ్రీను, రఘుపతి, శ్రీమన్, వెంకటేష్, సతీష్, ఆదిరెడ్డి తదితరులు ఉన్నారు.

## శ్రీపాదరావు సేవలు మరువలేనివి



**ప్రజాపక్షం / చందుర్తి :** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ స్పీకర్ దుద్దిళ్ళ శ్రీపాదరావు సేవలు మరువలేనివని కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి భీమరాజు కనకరాజు అన్నారు. శ్రీపాదరావు వర్ధంతి సందర్భంగా ఆదివారం మండలం లోని రామన్నపేట గ్రామంలో ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముదిగంపెల్లి కిషన్, నారాయణ, హన్మంత్, తిప్పని పోశెట్టి, చిన్నవేని బాబు,దుమ్మ శంకర్, భీమరాజు ఆనందం ,భూమయ్య, పత్తిపాక రాజయ్య, రాజేశం, గంగన్న, మల్లయ్య, పాల్గొన్నారు.

## బిపి మండల్‌కు భారత రత్న అవార్డు ఇవ్వాలి



**ప్రజాపక్షం / ముస్తాబాద్ :**రిజర్వేషన్లు కల్పించినది డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ అయితే 50శాతంగా ఉన్న బిసిలకు రిజర్వేషన్లు కల్పించింది మాత్రం బిపి మండల్ బిందేశ్వర్ ప్రసాద్ యాదవ్‌కు మాత్రం అన్నింట్లో అన్యాయమే జరిగింది. సగానికి పైగా జనాభా గల జాతి పితామహుడైన బిపి మండల్‌కు భారత రత్న ఇచ్చి గౌరవించాల్సిందిగా ఆయన జయంతి వర్ధంతులను ప్రభుత్వమే అధికారికంగా నిర్వహించాలని బిసి నాయకులుగా డిమాండ్ చేస్తున్నామని బిపి మండల్ వర్ధంతి ముస్తాబాద్ మండల కేంద్రంలో ఘనంగా జరిపారు. ఈ కార్యక్రమంలో బిసిటిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎల్లమ్మల లక్ష్మణ్ గౌడ్, బిసిటిపి రాష్ట్ర కార్యదర్శి బండారి మల్లేశం యాదవ్, డిటిఎఫ్ మండల అధ్యక్షుడు అంజా గౌడ్, సురేష్ గౌడ్, కట్టా నర్సింలు, జి. నర్సింలు, దేవయ్య, రఘు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీలో శుభ్రతపై అవగాహణ



**ప్రజాపక్షం/చందుర్తి :** మండలం లోని బండపల్లి గ్రామం లో రెండవ అంగన్వాడి కేంద్రం లో పోషణ పక్వాడ్ కార్యక్రమం లో భాగంగా శుభ్రత పై అవగాహణ కల్పించారు.చిన్నారుల పుట్టిన రోజు,గర్భినులు ,బాలింతలకు ఐసిడిఎస్ ప్రాముఖ్యత , 1000 రోజుల ప్రణళిక పై అంగన్వాడి ఉపాధ్యాయురాలు బుర్ర రేణుక అవగాహణ కాల్పించారు.ఈ కార్యక్రమం లో ఏఎన్ఎం వజ్ర,గర్భినులు , పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## కుటుంబ గొడవలతో వివాహిత అదృశ్యం..

**ప్రజాపక్షం/శివ్వంపేట :** కు టుంబ గొడవలతో వివాహిత అదృశ్యమైన ఘ టన శివ్వంపేట పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుం ది. ఎస్ఐ మధుకర్‌రెడ్డి తెలిపిన వివరాల ప్ర కారం మండలంలోని సికింద్లాపూర్ గ్రామానికి చెందిన ఎర్ర శ్యామల (45) కూలి పనిచేస్తూ ఉండేది. ఇంట్లో కుటుంబ తగాదాల తో మనస్థాపం చెంది ఈ నెల 12న రోజులా గే ఉదయం కూచారం పనికి వెళ్లి సాయం త్రం ఇంటికి తిరిగి రాలేదు. సాయంత్రం ఇంటికి వచ్చిన భర్త ఇంట్లో ఆరాతీయగా ఇ ంకా రాలేదని తెలిపారు. వెంటనే బంధువుల కు, తెలిసిన వారికి ఆచూకి తెలుపగా ఆ చూకి లేకపోవడంతో ఆదివారం ఎర్ర శ్యా మల భర్త ఎర్ర సత్తయ్య ఫిర్యాదు మేరకు మిస్సింగ్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ తెలిపారు.

## శ్రీపాద రావు వర్ధంతి వేడుకలు

**ప్రజాపక్షం/ముత్తారం :** ముత్తారం మండలం కేషనపల్లి గ్రామంలో ఆదివారం స్వర్గీయ శ్రీ శ్రీపాద రావు 26 వ.వర్ధంతి వేడుకలను కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు చొప్పరి సదానందం,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ తోపాటు కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి ఈ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు సోదరుడు యువ నాయకులు శ్రీను బాబు హాజరై శ్రీపాదరావు గ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో ముత్తారం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,మహిళలు, వివిధ గ్రామాల గ్రామ శాఖ అధ్యక్షులు,యువజన కాంగ్రెస్ కార్యకర్తలు,ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.



## గోదావరి నది తీరంలో పారిశుద్ధ్య పనులు

**ప్రజాపక్షం/ధర్మపురి:** ప్రసిద్ధ పుణ్యక్షేత్రం జగిత్యాల జిల్లా ధర్మపురి గోదావరి నదీ తీరంలో ఆదివారం మున్సిపల్ అధికారులు సిబ్బంది చే పారిశుధ్య పనులు జరిపించారు. హనుమాన్ దీక్ష చేపట్టిన భక్తులు హనుమాన్ జయంతి సందర్భంగా శని, ఆదివారం ధర్మపురి గోదావరికి భారీగా తరలివచ్చారు. దీక్షా వస్త్రాలు, స్వామివారి ఫోటోలు, పూజా కార్యక్రమానికి వినియోగించిన ఇతర సామగ్రిని గోదావరి తీరంతో పాటు నదీ నీటిలో విసర్జించారు. వస్త్రాలతో పాటు చెత్తాచెదారంతో నిండిన తీర ప్రాంతాన్ని మున్సిపల్ కమిషనర్ రాజశేఖర్, సానిటరీ ఇన్స్పెక్టర్ గంగాధర్ ప్రత్యేక సిబ్బందితో శుభ్రం చేయించి జెసిబి ద్వారా ట్రాక్టర్లతో తరలించారు. అదే విధంగా భక్తులు స్నానమాచరించడానికి షవర్లకు మరమ్మత్తులు చేయించి వినియోగంలోకి తీసుకురావడంతో భక్తులు స్నానాలచరించారు. గోదావరి నదీ తీరంలో యుద్ధ ప్రాతిపదికన ముమ్మర పారిశుద్ధ్య పనులు జరిపించిన కమిషనర్, సానిటరీ ఇన్స్పెక్టర్‌లకు దేవస్థానం పక్షాన కార్యనిర్వాహణాధికారి సంకటాల శ్రీనివాస్, ధర్మకర్తల మండలి అధ్యక్షులు జక్కు రవీందర్, సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.